


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 28 జులై 2025 - పేజీలు 8




# జోరుగా నకిలీ సిగరెట్ల వ్యాపారం

- బ్రాండెడ్‌కు ఏమాత్రం తీసిపోవు
- ఫేక్ సిగరెట్లతో కోట్ల రూపాయల వ్యాపారం
- కొరియర్లు, పార్శిళ్ల మాటున అక్రమ రవాణా
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు..!

పొగతాగని వాడు దున్నపోతై పుట్టున్' అన్నాడో కవి. 'సరదా సరదా సిగరెట్టు.. ఇది దొరల్ తాగు భల్ సిగరెట్టు.. పట్టు బట్టి ఒక దమ్ము లాగితే.. స్వర్గానికే ఇది తొలిమెట్టు' అని 'రాముడు భీముడు' లో పాడారు రేలంగి. 'పెళ్లి తర్వాత సిగరెట్ మానేస్తామని చాలా మంది మగవాళ్లు చెప్తే నమ్మేసి ఆడాళ్లు పెళ్లిళ్లు చేసుకున్నారు' అనే డైలాగ్ రాశారు పూరి జగన్నాథ్. ఎప్పుడు పోతుందో తెలియని ప్రాణం కోసం తహతహలాడుతుంటారు కానీ పోతారని తెలిసినా, పెట్టె మీద ఫాంట్ సైజ్ పెంచి ప్రభుత్వాలు హెచ్చరించినా, బొమ్మలతో భయపెట్టినా మానరు చాలామంది. అదేమంటే.. 'టెన్షన్స్, ఐడియాస్ కోసం, రిలాక్సేషన్, నికోటిన్ నరాలకి ఇంజెక్ట్ అయ్యి ఉంటుంది కదా.. త్వరగా మానలేం' అంటూ రకరకాల క్రియేటివ్ స్టోరీస్ చెప్తుంటారు పొగరాయుళ్ళు.

..3లో

# దుర్గి మండలం ఊరకుంటలో భారీ మొసలి కలకలం

## స్పందించి చర్యలు చేపట్టిన ఫారెస్ట్ అధికార్లు



**దుర్గి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, దుర్గి మండలం శివారులోని ఊరకుంటలో శుక్రవారం (జులై 25, 2025) ఓ భారీ మొసలి కనిపించడంతో గ్రామస్థుల్లో భయాందోళన నెలకొంది. మడేలయ్య స్వామి గుడి సమీపంలో, పశువుల సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఈ మొసలి ప్రత్యక్షమైంది. ఈ దృశ్యాలను స్థానిక యువకులు మొబైల్ ఫోన్లలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ

మిగతా 3లో

# విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు సుప్రీం 15 మార్గదర్శకాలు జారీ

## కీలక నిర్ణయం తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం
## అన్ని విద్యాసంస్థలకు వర్తింపు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** దేశంలోని విద్యా సంస్థల్లో ఆందోళనకరంగా పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మద్దతు అందించేందుకు ఉద్దేశించిన 15 సమగ్ర మార్గదర్శకాలను సర్వోన్నత న్యాయస్థానం తాజాగా జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు స్కూళ్లు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, విశ్వవిద్యాలయాలు, శిక్షణ అకాడమీలు,

మిగతా 3లో







# భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సాయం అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నవులూరు పోతురాజు స్వామి గుడి రోడ్డులోని ఆదినారాయణ ఫ్లయాష్ బ్రిక్స్ ఇండస్ట్రీ వద్ద పక్షవాతంతో బాధపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న మంగళగిరికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కాముని మంగరావు వైద్య ఖర్చులకు స్థానిక శ్రీ వెంకట త్రివేణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం రూ. 31 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కంపెనీస్ అధినేత బత్తుల శ్రీనివాసరావు చేతుల మీదగా కార్మికుడు మంగారావుకు నగదు సాయం అందజేశారు. అనంతరం బత్తుల మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో తాను 15 వేల రూపాయలు, తమ కంపెనీలోని కార్మికులు 16 వేల రూపాయలు కలిపి 31 వేల రూపాయలు బాధిత కార్మికునికి వైద్య ఖర్చులకు సాయం అందజేశామన్నారు. తోటి భవన నిర్మాణ కార్మికుడు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న సమయంలో తోటి కార్మికులు కూడా ముందుకు వచ్చి సాయం అందజేయడం అభినందనీయమన్నారు. కార్మికుడు మంగారావుకు ప్రభుత్వం నుంచి సాయం అందే మార్గం ఉంటే తమ వంతు సహకారం అందించి, కార్మికునికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ మేస్త్రీలు కృష్ణ, అయ్యప్ప, కొండమ్మ, చామంతి, చిట్టెమ్మ ,చిరంజీవి, ఉమామహేశ్వరరావు, విష్ణు, సురేంద్ర, భువన తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మాణం పూర్తయిన డైనింగ్ హాల్



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** స్థానిక పెదనంది పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాంశాల పూర్వ విద్యార్థి నూతి బాపయ్య చౌదరి (బాపు) మరియు అయన మిత్రుల సహకారంతో 13లక్షల రూపాయల వ్యయంతో విద్యార్థులు భోజన వసతి కొరకు డైనింగ్ హాలు నిర్మాణం చేపట్టిన డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తయినట్లు నిర్మాణకమిటీ కన్వీనర్ కాకుమాను నాగేశ్వరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాకుమాను నాగేశ్వరరావు మాట్లాడుతూ డైనింగ్ హాల్ 29 మంగళవారం ఉదయం 11గంటలకు మన హైస్కూలులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరావు చేతుల మీదుగా ప్రారంభించునున్నట్లు చెప్పారు. సభ్యులు దాసరి సుబ్బారావు మరియు దాసరి రమేష్ ఆదివారం ముఖ్య అతిదులుగా ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, మాజీ శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు,డాక్టర్ లావు రత్తయ్య, నాట్స్ చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, నాట్స్ అధ్యక్షులు మందాడి శ్రీధర్,ఎపిటీస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, బోర్డు ఆఫ్ డైరెక్టర్ మాదాల రాజేంద్ర బాబు, భీమినేని శ్రీనివాస్ మరియు అనేకమంది స్థానిక ప్రముఖులు కూడా పాల్గొంటారు. కావున పూర్వ విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

# 3వ బ్రాంచ్ వైబ్రేట్ ఫార్మసీ జనరిక్ మందుల షాపు ప్రారంభం

## – ప్రొప్రైటర్ వి. కిరణ్ కుమార్



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** స్థానిక కొరకపాడు మెయిన్ రోడ్ నందు వైబ్రేట్ ఫార్మసీ జనరిక్ మందుల షాపు 3వ బ్రాంచ్‌ని ఆదివారం ప్రొప్రైటర్ కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరంలో మూడవ బ్రాంచ్‌ని ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలు జనరిక్ మందులను కొనుగోలు చేసుకుని డబ్బులను ఆదా చేసుకో వచ్చునని, బ్రాండెడ్ మందులు కొనుగోలు చేయలేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. జనరిక్ మందులు ప్రజలకు అందుబాటు ధరలో ఉంటాయని ప్రతి ఒక్కరూ అపోహలు వీడి జనరిక్ మందులను చక్కగా వాడుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం మనం తీసుకునే ఆహారంలో నాణ్యత లోపించడంతో ఎంతో మంది ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, మందుల ధంలు చూస్తే ఆకాశం అంటేలా కొనలేని స్థితిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జనరిక్ మందులు చక్కగా పని చేస్తాయని బ్రాండెడ్ కంపెనీ మందులు ధరలతో పోల్చుకుంటే జనరిక్ మందు లు అందుబాటు ధరలో ఉంటాయని తెలిపారు. ఇతర మం దులు, జనరిక్ మందులు ఒకే లాగా పని చేస్తాయని ప్రజ లందరూ అవగాహన చేసుకుని జనరిక్ మందులను వాడుకుంటే ఆరోగ్యం ఎంతో చక్కగా ఉంటుందని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. జనరిక్ మందలు బ్రాండెడ్ మెడిసిన్ తో పోలిస్తే నూటికి 50% రాయితీతో తక్కువ ధరలకే అందుబాటులో ఉంటాయని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు .

# నకరికల్లులో లొకేషన్స్‌ను పరిశీలించిన "నడికట్టు" మూవీ టీం



**మేజర్ న్యూస్ నకరికల్లు :** నకరికల్లులో నడికట్టు మూవీ కోసం లొకేషన్స్ ను మూవీ టీం పరిశీలించారు. ఈ మూవీ ఆరు భాషల్లో తీస్తున్నట్టు వారు తెలిపారు. నడికట్టు మూవీ టీజర్ ఈనెల 29వ తేదీన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్లో రాజకీయ, సినీ ప్రముఖులచే రిలీజ్ అవుతున్న సందర్భంగా తిరుపతి నుండి హైదరాబాదు వెళ్తూ మార్గమధ్యంలోని నకరికల్లులో ఆగారు. నకరికల్లులో మూవీస్ తీయటానికి లొకేషన్స్ చాలా బాగున్నాయని మన ఫీలించాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ jr. రాజేంద్ర మరియు నడికట్టు మూవీ నిర్మాత సోంశేఖర్ తెలిపారు. నడికట్టు మూవీ పూర్తి అయిన సందర్భంగా ఇంకా కొన్ని మూవీస్ మేము నకరికల్లులో కొన్ని రోజులు షూటింగ్ చేయడం జరుగుతుందని వారు అన్నారు. అదేవిధంగా భారీ ఖర్చుతో ఆరు భాషల్లో నడికట్టు మూవీ త్వరలో రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ యొక్క చిత్రాన్ని ఆదరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నడికట్టు హీరో ధనుష్ దేవర పొలి, మన ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ మాదాల నాగూర్ , సెక్రెటరీ. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని రైలు పేటలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్న క్యాంటీన్ నిర్మాణానికి కూటమి నాయకులు ఆదివారం ఉదయం భూమి పూజ నిర్వహించారు. మంగళగిరి శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆశీస్సులతో కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు . పేదల ఆకలి తీర్చడానికి నాడు స్వర్గీయ ఎన్టీఆర్ రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పం మంత్రి లోకేష్ ఆశయాలతో అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదల ఆకలని తీరుస్తున్నారని కూటమి నాయకులు అన్నారు. ముందుగా అర్చకులు రాజా శర్మ వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టగా ,టెంకాయలను కొట్టారు. 61 లక్షల రూపాయలతో. అన్నా క్యాంటీన్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లుగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ సి హెచ్ . సురేష్, డి ఈ. టి . సుబ్బారెడ్డి, ఏఈ. అశోక్ కుమార్, తాసిల్దార్ సునీత ,పంచాయితీ కార్యదర్శి కే . వివేకానంద ,గూడూరు వెంకటరావు, కే. సం నేని శ్రీ అనిత, యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి ,నియోజకవర్గ తెలుగు రైతు నాయకులు వాసిరెడ్డి శ్రీనివాస రావు, వి. నరసింహారావు, గద్దె వాసు, సర్పంచ్ బాణావతి ఖుషిభాయ్ ,పసుపులేటి సాయి చైతన్య, పసుపులేటి శ్రీనివాసరావు మాజీ, ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, కొంగర జోగేంద్ర ప్రసాద్ ,పార్టీ నాయకులు. జున్ను ఖాన్, నాయుడు బాబురావు ఎద్దు ప్రసాదు, పి . రవి , దితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులకు పెళ్ళి కానుక అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి వడ్డేశ్వరం గ్రామంలో ఆదివారం రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పంపించిన పెళ్ళి కానుకను షేక్ కాలేషా మల్లికా దంపతుల కుమార్తె హుస్సేన్ బీ, వడ్డేశ్వరం గ్రామానికి చెందిన షేక్ బుడేసా, బాజీ దంపతుల కుమారుడు ఖాదర్ బాబులకు లోకేష్‌బాబు పంపిన నూతన వస్త్రాలను తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో అంద చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈపూరి బాబు, షేక్ నాగూర్ వలి , షేక్ ఇమాంస, షేక్ జానీ, షేక్ అబ్దుల్ గఫూర్ , షేక్ మస్తాన్ బి, కాట్రగడ్డ లక్ష్మి ,పటాన్ మస్తాన్ పాల్గొన్నారు.

# నకరికల్లులో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**నకరికల్లు మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన నకరికల్లులో గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతరత్న" డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం "గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన కూటమి నాయకులు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు యువతకు మార్గ నిర్దేశకుడు. భారతదేశ రక్షణ రంగాన్ని అగ్ర పదంలో నిలిపిన మహోన్నత వ్యక్తి. రాష్ట్రపతి పదవికై వన్నె తెచ్చిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏల్పుల ఆవుల రాజు నకరికల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్. ఆకుల పెద్ద వెంకటేశ్వర్లు మైనార్టీ నాయకులు మహమ్మద్ సా తిరుమల శెట్టి వెంకట్రావు తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :**

భారతదేశానికి ఎంతో ఉప యోగకరమైన సేవలు అందిం చిన ఘనత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకే దక్కుతుందని చిలకలూ రిపేట ముస్లిం మైనార్టీ నాయకు లు అన్నారు ఆదివారం ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్క రించుకొని చిలకలూరిపేట పట్టణంలోని రైతు బజార్ వద్ద ఉన్న ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అల్లాబక్ష నేతృత్వం లో జరిగిన ఈ నివాళి కార్యక్రమానికి పట్టణంలోని పలువురు ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు మాజీ రాష్ట్రపతిగా మిస్సైల్ మెన్ గా భారతదేశానికి ఎంతో గొప్ప సేవలు అందించారని ఆయన చేసిన గొప్ప సేవలే నేడు అన్ని రంగాలలో ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అల్లాబక్షు ,మాజీ కౌన్సిలర్ షేక్ జమాల్ బాషా, హరి ,గోపి,తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్‌లు ఇవ్వకుండా భాష్యం ఉద్యోగుల వేధింపులు

గుంటూరు : చంద్రమౌళి నగర్‌లోని భాష్యం విశ్వకర్మ జూనియర్ కాలేజీ యాజమాన్యం ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థినికి సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తోంది. భాష్యం విద్యాసంస్థలో పని చేసే ఉద్యోగి కుమార్ సంబంధిత విద్యార్థి తల్లిదండ్రుల వద్ద కొంత డబ్బులు తీసుకుని ఇంతవరకూ విద్యాసంస్థలకు చెల్లించలేదు. ఆ విద్యార్థి ప్రస్తుతం బిటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఇంజనీరింగ్ కాలేజీ వారు సర్టిఫికెట్ల కోసం రోజూ విద్యార్థిని అడుగుతున్నారు. ఈ విషయం భాష్యం కాలేజీ డీన్‌కు, ఉద్యోగికి చెప్పినా తాత్సారం చేస్తున్నారు. దీంతో ఆ విద్యార్థి, తల్లిదండ్రులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. విద్యార్థి సర్టిఫికెట్లు లేనిదే కాలేజీకి వెళ్లనని, దీంతో తన చదవుకు తీవ్ర ఆటంకం కలుగుతోందని బాధపడుతోంది. ఈ విషయం డీన్‌కు, ఉద్యోగికి చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ గారు, సంబంధిత విద్యాశాఖాధికారులు ఈ విషయంపై ఎంక్వయిరీ వేసి వెంటనే సర్టిఫికెట్లు ఇప్పించవలసినదిగా విద్యార్థిని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలాంటి నీచ ఉద్యోగుల వల్ల కనీసం ఆడపిల్లలు చదువకోలేకపోతున్నారు.

# నకిలీ సిగరెట్లు..!

**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు /పల్నాడు జిల్లా బ్యూరో ...** స్మోకింగ్ అంటేనే ప్రమాదకరం. ఇక అందులో.. నకిలీ సిగరెట్లు తాగితే.. బాడీలో కీలక పార్టుల్ని మర్చిపోవడం మేలు. ఆల్రెడీ ఏపీలో డ్రగ్స్ దందా ఉంది. దానిపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నాం అని చెబుతోంది గానీ.. ఆ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా ఎక్కడో ఒకచోట ఇంకా గంజాయి గుప్పు మంటూనే ఉంది. దీనికి తోడు నకిలీ సిగిరెట్లు. ఈ నకిలీ సిగరెట్లు చూడటానికి బ్రాండెడ్‌వి లాగానే ఉంటాయి. తేడా గుర్తు పట్టలేని విధంగా ఉంటాయి. కానీ ఒక్క దమ్ము పీల్చగానే.. టేస్ట్ తేడాగా ఉన్నట్లు అర్థమైపోతుంది. కానీ తాగుతున్నది నకిలీది అని గుర్తించలేరు. అందువల్ల ఏమైవుంటుందో అర్థం కాక.. స్మోకర్లు అలాగే.. దమ్ము కొట్టేస్తున్నారు. మార్కెట్‌లోకి నకిలీ సిగరెట్స్ వచ్చాయి. లోకల్, ఇంపోర్టెడ్ అన్నిటినీ కవర్ చేస్తూ.. ఒరిజినల్ బ్రాండ్స్‌కి ఏమాత్రం తగ్గని విధంగా ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు.

### ఉమ్మడి జిల్లా అడ్డాగా నకిలీ సిగిరెట్ల వ్యాపారం..!

చీకటి వ్యాపారాలకు రాచమార్గంగా ఉమ్మడి గుంటూరు జిల్లా మారిందనే ఆరోపణలున్నాయి. ఇతర రాష్ట్రాలు ఆపై దేశాల నుంచి కూడా యథేచ్ఛగా నిషేధిత సరుకుల సరఫరా అధికారుల కళ్లు గప్పి జరిగిపోతోంది. కల్తీ సిగరెట్లు బ్రాండెడ్‌కు దగ్గరగా ఉంటూ ధూమపాన ప్రియులను తక్కువ ధరలతో ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. బలహీనతను చంపుకోలేని జనం మాత్రం బలైపోతుండగా ఈ చీకటి ముఠాలు మాత్రం చాకచక్యంగా వ్యవహరించి కోట్లకు పడగలెత్తుతున్నారు. గతంలో ఐటీసీ గుర్తింపు పొందిన కంపెనీల సిగరెట్స్ మాత్రమే మార్కెట్లో అందుబాటులో ఉండేవి. అవి తాగితేనే క్యాన్సర్, గుండెజబ్బులు సహా రకరకాల రోగాలొస్తాయి. అలాంటిది నకిలీ సిగరెట్లు తాగడం వల్ల పరిస్థితి మరింత ఘోరంగా ఉండొచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



### కొరియర్లు, పార్శిళ్ల మాటున..

పల్నాడు, గుంటూరు జిల్లాల్లో నకిలీ సిగరెట్లను కొరియర్లు, పార్శిళ్ల మాటున గుట్టుచప్పుడు కాకుండా సరిహద్దులు దాటించేస్తున్నారు. బ్రాండెడ్ ముసుగులో ఫేక్ సిగరెట్లు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అచ్చం బ్రాండెడ్ సిగరెట్లకు ఏ మాత్రం తీసిపోని విధంగా నాసిరకాల పదార్థాలతో నకిలీ సిగరెట్లు చుట్టేస్తున్నారు. తక్కువ ధరకు విక్రయిస్తుండటంతో వినియోగదారులు కూడా అధిక మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా కేంద్రంగా ఏడాదికి ఏకంగా రూ.కోట్ల విలువైన నకిలీ సిగరెట్ల వ్యాపారం సాగుతుండటం వాస్తవ పరిస్థితికి అద్దం పడుతోంది. నిబంధనల ప్రకారం కొరియర్ సంస్థలు పార్శిల్ పంపే వారి వివరాలు, అందులో ఏ వస్తువు ఉందో తెలుసుకోవాలి. అయితే కొన్ని కొరియర్ సంస్థలు నిబంధనలను గాలికి వదిలేయడంతో ఫేక్ సిగరెట్లు రాష్ట్రాలు, దేశాలు దాటుతున్నాయి.

# విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**శ్రీ సరస్వతి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

**విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** విద్యాదానం మహాదానమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక అంజుమన్ ఏ-ఇస్లామియా పాఠశాల విద్యార్థులకు శ్రీ సరస్వతి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాయపాటి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే నంబూరి సుభానితో కలిసి ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత అందించడం అభినందనీయమన్నారు. అంజుమన్ ఇస్లామియా పాఠశాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నామని, దీనికి సత్కారం అందించేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని తెలిపారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాధాకృష్ణన్ విద్యా కిట్లు పంపిణీ చేశామని, ఇవి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ చైర్మన్ కృష్ణంరాజు, డివిజన్ అధ్యక్షులు సురే శ్రీనివాసరావు, 17వ డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మసాని శ్రీనివాసరావు, మల్లెంపుడి శ్రీనివాస్, పుట్టగంటి వెంకటేశ్వర్లు, రాథం శెట్టి జగన్, షాజన్, మీరవాలి, సూరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు సుప్రీం 15 మార్గదర్శకాలు జారీ

**మొదటిపేజి తరువాయి**

హాస్టళ్లు సహా అన్ని విద్యా సంస్థలకూ వర్తిస్తాయి. విద్యా ఒత్తిడి, పరీక్షల భయం, సంస్థాగత మద్దతు లోపం వల్లే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. "విద్యా సంస్థల్లో తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, నియంత్రణ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి " అని సుప్రీం కోర్టులోని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా " పరీక్షల సమయంలో, విద్యా సంవత్సరం మార్పు సమయంలో చిన్న బ్యాచ్‌లకు ప్రత్యేక కౌన్సెలర్లు లేదా మెంటార్లను నియమించాలి. వారు గోప్యంగా మద్దతును అందించాలి " అని కోర్టు ఉద్ఘాటించింది.

**మానసిక ఆరోగ్య శిక్షణ:** బోధన, బోధనేతర సిబ్బంది అందరూ సంవత్సరానికి రెండు సార్లు తప్పనిసరి మానసిక ఆరోగ్య శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక సహాయం, ఒత్తిడి సంకేతాల గుర్తింపు, స్వీయ-హాని సందర్భాల్లో స్పందన, సరైన సహాయానికి రిఫరల్ ప్రక్రియలపై దృష్టి ఉంటుంది. విద్యార్థులతో సున్నితంగా, సమగ్రంగా వ్యవహరించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి.

బాధిత విద్యార్థులకు తక్షణమే మానసిక - సామాజిక మద్దతు అందించాలి. తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య సాక్షరత, భావోద్వేగ నియంత్రణ, జీవన నైపుణ్యాలను విద్యా కార్యకలాపాల్లో భాగంగా చేర్చాలి. టెలి-మానస్ వంటి జాతీయ సూసైడ్ హెల్ప్‌లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్ సైట్లలో పెద్ద అక్షరాలతో స్పష్టంగా ప్రదర్శించాలి. విద్యార్థుల మానసిక ఆరోగ్య రికార్డులను అత్యంత గోప్యంగా నిర్వహించాలి.

ఈ మార్గదర్శకాలను నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) 2022 డేటా ఆధారంగా జారీ చేశారు. 2022లో దేశవ్యాప్తంగా నమోదైన 1,70,924 ఆత్మహత్యలలో 13,044 విద్యార్థులవి. అంటే ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు ఉన్నారని ఎన్సీఆర్బీ నివేదించింది. 2001లో ఈ సంఖ్య 5,425గా ఉండగా, 2022లో 2,248 మంది విద్యార్థులు పరీక్షలలో విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గణాంకాలు విద్యా సంస్థల్లో ఉన్న సిస్టమాటిక్ లోపాలను స్పష్టంగా సూచిస్తున్నాయని కోర్టు పేర్కొంది.

ఈ చారిత్రాత్మక తీర్పు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 'నీట్'కు సిద్ధమవుతున్న 17 ఏళ్ల విద్యార్థిని 2023 జూలై 14న ఆత్మహత్య చేసుకున్న కేసు సందర్భంగా వెలువడింది. ఆమె తండ్రి సీబీఐ దర్యాప్తు కోరగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2024 ఫిబ్రవరి 14న ఆ దరఖాస్తును తిరస్కరించింది. దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన తండ్రి ఫిర్యాదుతో కోర్టు ఇప్పుడు సీబీఐ దర్యాప్తుకు ఆదేశించింది. సుప్రీం కోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 , 141 ప్రకారం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు తగిన చట్టం రూపొందించే వరకు ఇవి చట్టంగా అమలులో ఉంటాయి. ఈ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ రవీంద్ర ఎస్ భట్ నేతృత్వంలోని విద్యార్థుల మానసిక ఆరోగ్య జాతీయ టాస్క్ ఫోర్స్ పనిని మరింత బలపరుస్తాయని కోర్టు తెలిపింది.

# దుర్గి మండలం ఊరకుంటలో భారీ మొసలి కలకలం

**మొదటిపేజి తరువాయి**

వార్త వైరల్‌గా మారింది.గ్రామానికి సమీపంలోని ఈ ప్రాంతంలో మొసలి కనిపించడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పశువులు, పిల్లలు, మరియు గ్రామస్థుల భద్రతకు ముప్పు ఉందని భావిస్తూ, అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మొసలిని పట్టుకోవాలని కోరుతున్నారు.ఈ ఘటనపై జిల్లా అటవీ శాఖ అధికారి స్పందించారు. మాచర్ల ఫారెస్ట్ రేంజర్‌కు సంబంధిత గ్రామానికి వెళ్లి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు, మాచర్ల అటవీ శాఖ అధికారులు సిబ్బందితో కలిసి ఊరకుంట గ్రామంలో పర్యటించి, మొసలి ఉనికిని గుర్తించారు. గ్రామంలో "మొసలి ఉంది, జాగ్రత్త" అని తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అలాగే, త్వరలో మొసలిని సురక్షితంగా పట్టుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.స్థానికులు అటవీ శాఖ అధికారుల చర్యలను స్వాగతిస్తూనే, వీలైనంత త్వరగా మొసలిని బంధించి, గ్రామంలో భద్రతను పునరుద్ధరించాలని కోరుతున్నారు. ప్రస్తుతానికి, గ్రామస్థులు జాగ్రత్తగా ఉండాలని మరియు మడేలయ్య స్వామి గుడి పరిసరాల్లో సంచరించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### మాకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించరూ...

**ప్రభుత్వాన్ని కోరుతున్న దివ్యాంగులు, వృద్ధులు ఎదురు చూపులు**

**గుంటూరు, మేజర్ న్యూస్:** ఆగస్టు 15వ తేది నుంచి రాష్ట్రంలో మహిళలకు ఐదు రకముల ఆర్టీసీ బస్సులలో కల్పించనున్న ఉచిత బస్సు ప్రయాణం ను తమకు కూడా అమలు పరచాలని దివ్యాంగులు, అరవై సంవత్సరాలు నిండిన పురుషులు ఆశగా ఎదురు చూస్తున్నారు. వృద్ధ పురుషులు తాము జీవితం చివరి అంకంలో ఉన్నామని అనారోగ్యంలు దృష్టిలో పెట్టుకొని ధవాఖానాలకు వేళ్ళేం దుకు అలాగే తమ పిల్లల వద్దకు వెళ్లి వచ్చేందుకు ఉచిత ప్రయాణం మేలు చేస్తుందని అలాగే తమకు కూడా ఉచిత ప్రయాణం అమలు పరచాలని ప్రస్తుతం అల్ట్రా డీలక్స్ బస్సులు వరకే దివ్యాంగులకు రాయితీ వర్తిస్తుందని తమకు కూడా పల్లెవేలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితప్రయాణం కల్పించి ఆ పై సర్వీస్ లన్నింటీలో రాయితీ కల్పించాలని దివ్యాంగులు కోరుతున్నారు. వేచి చూద్దామ్ ముందు ముందు వృద్ధపురుషులకు, దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పిం చటం గురించి ప్రభుత్వాలు ఆలోచన చేస్తాయామో మరి చూద్దాం.

# పంచాయతీరాజ్ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి ఎం బి బుచ్చిరాజు

**గుంటూరు, మేజర్ న్యూస్:** సుదీర్ఘకాలంగా పంచాయతీరాజ్ శాఖలోని విశ్రాంత ఉద్యోగులు, ఇంజనీరింగ్ అధికారులు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కార్యాచరణాత్మక కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి ఎం బి బుచ్చిరాజు పేర్కొన్నారు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు బుచ్చిరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది పంచాయతీరాజ్ విశ్రాంత ఉద్యోగులు, ఇంజనీర్లు తమ పెన్షన్, మెడికల్ రీయంబర్స్మెంట్ తదితర అంశాలలో వేతన విభజన చట్టాల ముసుగులో జరుగుతున్న వర్గీకరణలో మూలంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ దారుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి అఖిలభారత రాష్ట్ర పెన్షనర్ల సమాఖ్య పిలుపుతో ఆంధ్రప్రదేశ్ పెన్షన్ దారుల సంఘం ప్రధానమంత్రి కి ఒక వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. రిటైర్డ్ పంచాయతీరాజ్ ఉద్యోగుల ఇంజనీర్ల వేతన సవరణ, అరియర్స్, కరువు బచ్చాలు, మెడికల్ రీయంబర్స్మెంట్ వంటి అంశాలలో అనేక అన్యాయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ దారుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చొరవ తీసుకున్నారని అదే స్ఫూర్తితో స్పందించి కేంద్రం దిశా నిర్దేశించిన చట్టాల వల్ల రాష్ట్ర పెన్షన్ దారులకు తలెత్తిన సమస్యల పరిష్కారానికి తిరిగి ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా 12వ వేతన సవరణ పూర్తి స్థాయిలో అమలు కావాలని, మధ్యంతర భృతి 35 శాతం, 12వ పిఆర్సి లో చట్టబద్ధత కల్పించాలని, అదనపు పెన్షన్ 11 వ పిఆర్సి లో అమలైన విధానాన్ని కొనసాగించాలని, జీవో నెంబర్ 315 సవరణలు భార్యాభర్తలకు కుటుంబ పెన్షన్ వర్తించేలా మార్పులు చేయాలని, యుజిసి స్కేల్స్ వీటిల్లో పనిచేస్తున్న పెన్షన్ దారులకు అదనపు పింఛన్ అమలు చేయాలని, రిఫండ్ డెత్ రిలీఫ్ పదవ పిఆర్సి తరహాలో అమలు చేయాలని, పిఆర్సి ఎరియర్స్, డిఆర్ బకాయిలు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం క్లెయిమ్స్ వెంటనే చెల్లించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ పూర్తిగా ఈ హెచ్ ఎస్ కింద చెల్లించాలని, ఆరోగ్య భీమా కార్డులు పరిమితులు లేకుండా అందరికీ జారీ చేయాలని, ముఖ్యంగా పెన్షన్ దారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ వెంటనే ఏర్పాటు చేయాలని, ఆంధ్రప్రదేశ్ పెన్షన్ దారుల సౌకర్యార్థం అమరావతిలో పెన్షన్ దారుల భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన వివరించారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులను కలసి తమ కోర్కెల వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ రియాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి యు కూర్మారావు, కోశాధికారి బి శివరామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి శ్రీనివాసరావు, ఎంవి రంగాచారి, వి వెంకటేశ్వరరావు, 13 జిల్లాల కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్ర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మట్టి ఖర్చులకు రూ.10వేల ఆర్థిక సాయం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నిడమర్రులో శనివారం మృతి చెందిన కొండూరు సామ్రాజ్యం (80), మిక్కిలి స్రవంతి (20) మట్టి ఖర్చులకు ఆదివారం ఉయ్యూరు నాగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతి చెందిన సామ్రాజ్యం, స్రవంతి మట్టి ఖర్చులకు ట్రస్ట్ చైర్మన్ ఉయ్యూరు ఫణీంద్రరెడ్డి, నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు మృతుల కుటుంబ సభ్యులకు వేరువేరుగా రూ.ఐదువేల చొప్పున మొత్తం రూ. 10వేల నగదు సాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు చారిటబుల్ ట్రస్టు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కంతం బుల్లిరెడ్డి, తాడిబోయిన వెంకటేశ్వరరావు, కంతం వెంకటరెడ్డి, గాదె వెంకటేశ్వరరెడ్డి, కోడూరు వెంకటస్వామి, స్థానికులు మండేపూడి మాణిక్యరావు, ఎం భాగ్యరాజు పాల్గొన్నారు.

## శ్రీ సత్తెమ్మ , అంకమ్మ తల్లులకు సారె





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం శ్రీ సత్తెమ్మ తల్లి, అంకమ్మ తల్లి దేవర గుడిలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గ్రామ దానబోయిన వారి దేవర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవార్లకు దానబోయిన వారి ఆడపడుచులు అమ్మవార్లకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామంలో పసుపు, కుంకుమ, సారె చేతబట్టుకొని బొల్లె ఆవులతో ఊరేగింపు నిర్వహించారు. వీర తాళ్ల ప్రదర్శనతో మేళతాళాలు, కనక తప్పెట్ల భక్తుల కోలాహలం మధ్య ఊరేగింపు ఘనంగా సాగింది. గ్రామంలో ఆయా కూడలి ప్రాంతాలలో మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి సారెకు నీరు వార పోశారు. అనంతరం ఆడపడుచుల సారె ఊరేగింపు ఆలయం వరకు చేరుకొని, మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారె సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దానబోయిన వారి దేవర కమిటీ ప్రతినిధులు, పెద్దలు, యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సులభతరం కానున్న ఇంటి నిర్మాణ అనుమతులు

**– కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం**
**– ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఏపీలో పరిపాలన సులభతరం చేయడంతో పాటు, ప్రజలకు సేవలను త్వరితంగా అందించడానికి సంకల్పించిన ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు సొంతింటి కల నిజం చేసుకోవడానికి తీపి వార్త చెప్పింది. ఇకపై అనుమతుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా, కొత్తగా స్వీయ ధ్రువీకరణ పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.

**ఇంటి నిర్మాణ అనుమతులకు స్వీయ ధృవీకరణ పథకం :** ప్రభుత్వం ఈ మేరకు మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. నగరాలు పట్టణాలలో ఇల్లు కట్టుకునే వారికి ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం చాలా ఉపయోగపడుతుంది. పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కల తీరుతుంది. ఇల్లు, భవనాలు నిర్మించాలి అనుకునేవారు స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను, ఎక్కడైతే ఇంటి నిర్మాణం చేయాలనుకుంటున్నారో ఆ ఖాళీ స్థలానికి సంబంధించిన ఫోటో, పన్ను రసీదు వంటివి లైసెన్స్ ఉన్నటువంటి సాంకేతిక నిపుణులకు ఇవ్వాలి.

**ఇంటి నిర్మాణ అనుమతి ఇకపై ఈజీ :** వాటిపై సంతకాలు చేసి, ఫీజులు చెల్లిస్తే ఎల్ పి టి ఇంటి ప్లాన్ గీసి, అవసరమైన పత్రాలను జతచేసి ఫీజు చెల్లించిన రసీదు తో సహా dpms డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో వాటిని అప్లోడ్ చేస్తారు. ఆ తర్వాత వెంటనే ఇంటి నిర్మాణ అనుమతి ప్రొసీడింగ్ కాపీ వచ్చేస్తుంది. ప్రొసీడింగ్ కాపీ తీసుకున్న తర్వాత ఇంటి నిర్మాణ పనులను మొదలు పెట్టొచ్చు. ఇక ఈ విధానంలో చాలా సులభంగా ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు :** అయితే ఇదే సమయంలో అనుమతులను సులభతరం చేసిన ప్రభుత్వం, గృహనిర్మాణం విషయంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే నోటీసులు ఇచ్చి, అనుమతులను రద్దు చేస్తామని ప్రకటించింది. అంతేకాదు తప్పుడు పత్రాలతో అనుమతులు తీసుకుంటే ఎల్ టి పి ల లైసెన్సును కూడా ఐదేళ్లపాటు రద్దు చేస్తామని ప్రభుత్వ హెచ్చరించింది. నిర్మాణాలకు అనుమతులను సులభతరం చేసి, రూల్స్ అతిక్రమిస్తే క్షమించేది లేదని తేల్చి చెప్పింది.

**అలా చేస్తే అనుమతులు రద్దు :** కచ్చితంగా ప్రతి ఒక్కరూ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేయాలని ఇల్లు నిర్మాణం చేసేటప్పుడు ఎల్ టి పి లు పరిశీలించి టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ కు రిపోర్ట్ చేస్తారని, అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఇంటి నిర్మాణాలను పరిశీలించి, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం పేర్కొంది. ఒకవేళ ఇల్లు, భవనాలు నిర్మించే ప్రదేశంలో నిబంధనల ప్రకారం ఖాళీ స్థలం వదలడంలో తేడా చేసినా , ఒకవేళ పర్మిషన్ లేకుండా అదనపు ఫ్లోర్లు నిర్మించినా భవనానికి సంబంధించిన అనుమతులను రద్దు చేసి చర్యలు తీసుకుంటారు.

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ కోడెల శివరామ్



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం నరసరావుపేట మండలంలోని ఇస్సపాలం గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి ఆలయ అభివృద్ధిలో కళ్యాణమండపం యాగశాల కోడెలచేతుల మీదుగా జరగడం మా అద్రుష్టం అని ఇప్పుడు జరుగుతున్న గర్భాలయ పునర్నిర్మాణం త్వరగా పూర్తవ్వాలని మనస్ఫూర్తిగా కోరకున్న తెలుగు దేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ పాల్గొన్నారు.

## మండల గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఆదివారం కూటమి నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. దుగ్గిరాల పేదకొండూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి , శ్రీ అనిత ,పసుపులేటి శ్రీనివాసరావు, పసుపులేటి సాయి చైతన్య ,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, వాసిరెడ్డి శ్రీనివాసరావు నరసింహారావు, గద్దె వాసు ,ఎన్. చిరంజీవి ,జున్ను ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

**తెనాలి, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెస్ట్ బెర్రీ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో 2కే వాక్ ను ఆదివారం నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి రావు లు రామకృష్ణ కవి కళాక్షేత్రం వద్ద వాక్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ రాధిక మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలని కోరారు. ప్రకృతి పరిరక్షణపై విలువైన ఆలోచనలు అందించారు. ఈ సందర్భంగా శివాజీ చౌక్, ఉషోదయ జంక్షన్ వద్ద విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మొబ్లు ప్రజల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించాయి. సందేశాలను వారు పాటల రూపంలో, నృత్య రూపంలో ప్రజలకు వివరించారు. వీటిలో ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, మొక్కలు నాటడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అంశాలపై స్పష్టమైన సందేశాలు కలిగిన ప్రదర్శనలు చేశారు. వెస్ట్ బెర్రి స్కూల్ ప్రిన్సిపాల్ టీవీ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తూ అర్థవంతమైన ఆలోచనలు చేయాలన్నారు. అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర



ఉంటుందని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వెస్ట్ బెర్రీ పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను బోధనేతర పనులనుంచి తప్పించాలి - ఎస్టియు

**చిలకలూరిపేట,మేజర్ న్యూస్ :** విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు యాప్ల ద్వారా అనేకరకాల సమాచారం చేయాలని ఒత్తిడి చేయడం తగదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని బోధనేతర పనులైన యాప్లలో సమాచారం అప్లోడ్ చేయడం బియ్యం, సరుకులు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు బూట్లు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి తెచ్చుకోవడం వంటి పనుల నుంచి మినహాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, ప్రతి ఒక్క పని అర్జెంట్ అర్జెంట్ అని వేధించడం తగదని, సర్వర్ పని చేయకపోవడం వల్ల మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ సంబంధించిన ఫోటోలు ఇప్పటికీ ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదిసార్లు అప్లోడ్ చేయవలసి వచ్చిందని, నేటికీ అవి అప్లోడ్ కాలేదని సమాచారం ఇస్తున్నారని తెలిపారు, ఓ పక్కన బోధన జరుగుతూనే ఆన్లైన్ కోర్సులు పూర్తి చేయాలని ఇబ్బంది పట్టడం దారుణమన్నారు. డ్రాపావుట్స్ లిస్టు అప్లోడ్ చేయడం ఈ సంవత్సరం విద్యార్థులు చేరిన వాళ్ళని అప్లోడ్ చేయడం పాఠశాల విద్యార్థులకు తీసుకున్న షూస్ బెల్టులు అప్లోడ్ చేయడం, మొక్కలు అప్లోడ్ చేయటం గ్రీన్ కార్డు డౌన్లోడ్ చేయడం బోధన సమయం అంతా యాప్లలో అప్లోడ్ చేయడం సరిపోతుందని ఆగస్టు 4 నుంచి ఎఫ్ ఏ 1 ఎగ్జామ్స్ ఉన్నందున సిలబస్ పూర్తి చేయాల్సి ఉందన్న ఇప్పటికైనా యాప్ ల భారం తగ్గించి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బిల్ పెట్టకుండానే 11వ వేతన సవరణ వేతన సవరణ సమయంలో రాష్ట్ర



ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయులందరికీ జీతాలు జమ చేయడం జరిగిందని,. అలాంటిది పొజిషన్ ఐడీల కోసం ముఖ్యమంత్రి సంతకం అవసరమా. కేబినెట్ ఆమోదం అవసరమా. రెండు నెలలుగా జీతాలు అందకపోతే కేవలం జీతాలు మీద ఆధారపడి బ్రతికేవాళ్ళం ఎలా జీవనం సాగించేదిని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 60వేలుమందికి పైగాజీతాలు అందలేదన్నారు. ప్రభుత్వం త్వరగా స్పందించి ఈనెల అయినా జీతాలు చెల్లించేలా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్టీయూ పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య , పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వి జయప్రకాష్, నాదెండ్ల మండల అధ్యక్షుడు మక్బూల్ బాషా, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఎడ్లపాడు మండల అధ్యక్షుడు జి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి, చిలకలూరిపేట మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, చావల మల్లేశ్వరరావు , జిల్లా మహిళా కన్వీనర్ ఎం శారద తదితరులుపాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న గ్రామస్థాయి వ్యవసాయ యంత్ర సర్వే



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రస్థాయిలో గ్రామస్థాయి వ్యవసాయ యంత్ర సర్వేలు త్వరలో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీ రావు. వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వ్యవసాయ యంత్రాల సమగ్ర సర్వేను త్వరలో ప్రారంభించి ఆగస్టు 31వ తేదీలోపు పూర్తిచేయాలని.వ్యవసా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఢిల్లీ రావు మాట్లాడుతూ ఈ సర్వేను రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ సహాయకులు నిర్వహించనున్నారు. ఇది రైతులు, సంస్థలు, ఎఫ్ పి ఓ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ,ప్రైవేట్ సంస్థల వద్ద ఉన్న యంత్రాలను అవి రాయితీపై లేదా స్వయంగా కొనుగోలు చేశారా అనే విషయాలపై సర్వే చేస్తారని తెలిపారు.

**ఢిల్లీ రావు విలేకరులతో మాట్లాడుతూ:**

ఈ సర్వే ద్వారా పంట విస్తీర్ణం,పంట కాలం ఆధారంగా గ్రామ స్థాయిలో అవసరమయ్యే వ్యవసాయ యంత్రాల లభ్యతను అంచనా వేస్తాం. ఇది మూస ధోరణి లో కేటాయింపు విధానంగా కాకుండా, గ్రామ అవసరాల ఆధారంగా ప్రత్యేక బడ్జెట్ ప్రణాళికలు రూపొందించేందుకు దోహదం చేస్తుందన్నారు.

ఈ సర్వేలో యంత్రాల యజమాన్యం, వినియోగం,వాటి వాడకపు పరిస్థితి వంటి వివరాలను సర్వేలో సేకరిస్తారు. . ఇవి వాస్సర్ లాబ్స్ రూపొందించిన ఎపిఎయిమ్స్ 2.0 వెర్షన్ లోని వ్యవసాయ సమాచార యాజమాన్య వ్యవస్థ లోకి డిజిటల్ రూపంలో అనుసంధానం చేస్తారు.దీని ద్వారా యంత్రాల ప్రణాళిక, పర్యవేక్షణ , బడ్జెట్ కేటాయింపులలో నాణ్యత కు సాధ్యమవుతుందని ఢిల్లీ రావు చెప్పారు. దీని ముఖ్య ఉద్దేశాలు ఇలా ఉన్నాయి ఈ విధానం ద్వారా వ్యక్తిగత, సంస్థాగత, రైతు సేవా కేంద్రాల స్థాయిలో యంత్రాల వివరాలను డిజిట లీకరణ చేయవచ్చన్నారు. పంట సీజన్, వ్యవసాయ వాతావరణ పరిస్థితుల ప్రకారం యంత్రాల అవసరాన్ని గుర్తించటం , అందుబాటు లో వున్న పరికరాలను బేరీజు చేస్తూ విశ్లేషణ చేయవచ్చు అన్నారు. కస్టమ్ హైరింగ్ సెంటర్లు కు డేటాను అనుసంధానం చేయటానికి మార్గం సుగమం అవుతుందని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న లేదా తక్కువగా వినియోగించే యంత్రాలను గుర్తించి వాటిని పునర్వినియోగానికి ఉపయోగించుకోవచ్చు అన్నారు. రాయితీపై యంత్రాల సరఫరా వంటి పాలసీ రూపకల్పన చేయడానికి వీలు పడుతుందని చెప్పారు.

# సత్తెనపల్లిలో వీధికుక్కల స్వైర విహారం

– పట్టించుకుని మున్సిపల్ అధికారులు
– భయాందోళన గురవుతున్న స్థానికులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని 14 వ వార్డులు వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఒక్కో బజారుకు 10 నుండి 20 కుక్కలు ఉంటున్నాయి. ఈ వీధి కుక్కలు పాదచారులను, వాహదారులను వెంబడిస్తున్నాయి. వీటి నుండి తప్పించుకునే క్రమంలో వాహన సోధకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా స్కూలుకి వెళ్లే పిల్లలు రోడ్లమీదకి వెళ్లడానికే భయపడుతున్నారు. తల్లిదండ్రులు సంరక్షణ లేకుండా పిల్లల రోడ్డు మీద నడిచే పరిస్థితి లేకుండా పోతుంది. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని వీధి కుక్కలను కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అంటున్నారు. గతంలో రఘురాం నగర్ లో ఒక బాలుడు పై వీధి కుక్కలు దాడి చేసిన ఘటన మనందరికీ తెలుసు. ఇప్పటికైనా భారీ మూల్యం చెల్లించుకోకముందే, పెను ప్రమాదానికి పిల్లలు గురి అవ్వకముందే సంబంధిత మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకొని వీధి కుక్కలను కట్టడి చేయాలని 14 వ వార్డు ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్యంగా పాత బస్టాండ్ కూడలి నుండి పార్కు వైపు వెళ్లే రోడ్డులో కుక్కలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఆ దారి వెంట వెళ్లే ఎవరిని, వదిలిపెట్టకుండా ఇబ్బందులు పెడుతున్నాయి. గతంలో చాలామంది కుక్కల కరవడంతో గాయాలు పాలయ్యారని అంటున్నారు అక్కడి నిర్వాసితులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్కాకుల థామస్ నాయుడు జన్మదిన వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గుంటూరులోని చంద్రమౌళి నగర్ ప్రధాన కార్యాలయంలో శాలిని డెవలపర్స్ అధినేత లక్కాకుల థామస్ నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కాకుల థామస్ నాయుడుకు ప్రజా సంఘాల నాయకులు,పలు పార్టీల నేతలు,కార్యకర్తలు, అభిమానులు,బంధువులు పుట్టినరోజు వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి సహాయం చేయటంలో ఉన్న సంతృప్తి ఎక్కడ దొరకదని,ప్రతి ఒక్కరూ సహాయ పడాలని అప్పుడే మనిషి జీవితానికి అర్థం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శాలిని డెవలపర్స్ అధినేత లక్కాకుల థామస్ నాయుడు జన్మదిన వేడుకలో పాల్గొనటం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న అనునిత్యం పేద ప్రజల కోసం పరితపిస్తూ ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగే ఉండాలనే మనస్తత్వం కలిగిన వ్యక్తి థామస్ నాయుడు అని కొనియాడారు. గుంటూరులోని పలు స్వచ్ఛంద సేవా సంస్థలలో జన్మదిన వేడుకలు నిర్వహించి సుమారు 200 మందికి అన్నదానం,100 మంది అనాధ విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లక్కాకుల థామస్ నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,బంధువులు తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏషియన్ రోలర్ స్కేటింగ్ లో జెస్సీరాజ్ సత్తా

– సబ్ జూనియర్ విభాగంలో వెండి పతకం కైవసం




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్ మరో అంతర్జాతీయ పతకాన్నికైవసం చేసుకుంది. దక్షిణ కొరియాలో ఈనెల 24వ తేదీన ప్రారంభమైన 20వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ సోలో డాన్స్ సబ్ జూనియర్ విభాగంలో వెండి పతకం సాధించి సత్తా చాటింది. జెస్సీ రాజ్ ఇప్పటి వరకూ 50కు పైగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పతకాలు కైవసం చేసుకుంది.

**మంత్రి నారా లోకేష్ అభినందనలు :**
దక్షిణ కొరియాలో జరుగుతున్న ఏషియన్ రూరల్ స్కేటింగ్ సోలో డాన్స్ సబ్ జూనియర్ విభాగంలో వెండి పతకం సాధించిన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత మాత్రపు జెస్సీ రాజ్‌కు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన యువ స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సిరాజ్ అంతర్జాతీయ వేదికపై భారత జెండాను రేపరెపలాడించి మనందరికీ గర్వకారణంగా నిలిచిందని కొనియాడారు. జెస్సీరాజ్ కు అన్ని విధాలా ప్రోత్సాహం అందించడం జరుగుతుందని, భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

# పదవిని బాధ్యతగా స్వీకరించాలి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్







**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పదవిని బాధ్యతగా స్వీకరించి రైతులకు అవసరమైన సేవలను అందించాలని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. ఆదివారం మండలంలోని పరస తాళ్లూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్ పర్సన్ గా ఏటుకూరి రత్నకుమార్ సభ్యులుగా కే సుందర్ రామిరెడ్డి, బండి అప్పారావు బాధ్యతలు చేపట్టారు. వారి చేత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రజలకు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సొసైటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చుకుని వ్యవసాయ పరంగా రైతులకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు. కమిటి సభ్యులు,అధికారులకు సమన్వయంతో పనిచేసి రైతు సంక్షేమం కోసం పారదర్శకమైన నిర్ణయాలను తీసుకోవాలన్నారు. రత్నకుమార్ మాట్లాడుతూ రైతులకు పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు ఇతర రికార్డులు అందిన వెంటనే పరిశీలించి రుణం చెక్కులు ఇంటికి పంపిస్తామన్నారు. తొలుత పెద్దకూరపాడు నుండి తాళ్లూరు వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు . కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ , గుంటూరు మిర్చి మార్కెట్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివ రెడ్డి, పల్నాడు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, టిడిపి జిల్లా కార్యదర్శి రమేష్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, మరియు నియోజక వర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీల,జెండా దిమ్మెల నిర్మాణం వేగవంతం చేయండి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడులో ఎమ్మార్పీఎస్ మండల సమావేశం పల్నాడు జిల్లా కోశాధికారి కంచర్ల జాన్ బాబు మాదిగ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కోఇంచార్జులు ఎంఎస్పి ఉపాధ్యక్షుడు మాతంగి సత్యానందం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అద్దంకి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కొడవటి అశోక్ మాదిగ మొదలగు వారు పాల్గొన్నారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మహిళా, విద్యార్థి, ఉద్యోగుల కమిటీలు వేయాలని, గ్రామంలో జెండా దిమ్మెల నిర్మాణం వేగవంతం చేయాలని, కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకరికల్లులో లొకేషన్స్‌ను పరిశీలించిన "నడికట్టు" మూవీ టీం

**నకరికల్లు మేజర్ న్యూస్ :**
నకరికల్లులో నడికట్టు మూవీ కోసం లొకేషన్స్ ను మూవీ టీం పరిశీలించారు. ఈ మూవీ ఆరు భాషల్లో తీస్తున్నట్టు వారు తెలిపారు. నడికట్టు మూవీ టీజర్ ఈనెల 29వ తేదీన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్లో రాజకీయ, సినీ ప్రముఖులచే రిలీజ్ అవుతున్న సందర్భంగా తిరుపతి నుండి హైదరాబాదు వెళ్తూ మార్గమధ్యంలోని నకరికల్లులో ఆగారు. నకరికల్లులో మూవీస్ తీయటానికి లొకేషన్స్ చాలా బాగున్నాయని మన ఫిలించాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ %యఅ%. రాజేంద్ర మరియు నడికట్టు మూవీ నిర్మాత సోంశేఖర్ తెలిపారు. నడికట్టు మూవీ పూర్తి అయిన సందర్భంగా ఇంకా కొన్ని మూవీస్ మేము నకరికల్లులో కొన్ని రోజులు షూటింగ్ చేయడం జరుగుతుందని వారు అన్నారు. అదేవిధంగా భారీ ఖర్చుతో ఆరు భాషల్లో నడికట్టు మూవీ త్వరలో రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ యొక్క చిత్రాన్ని ఆదరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నడికట్టు హీరో ధనుష్ దేవర పొలి, మన ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ మాదాల నాగూర్ , సెక్రెటరీ. మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిఒక్కరూ వృద్ధులను ఆదరించాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :**
సమాజంలోని ప్రతి ఒక్కరూ వృద్ధులను చేతనైనంతలో ఆదరించాలని రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటీనీయల్ అధ్యక్షులు డా. వీరా ఆతుకూరి అన్నారు. గుంటూరు శ్రీనగర్ లోని మాతృ శ్రీ వృద్ధాశ్రమం లో రోటరీ క్లబ్ ఆఫ్ సెంటీనియన్ ఆధ్వర్యంలో ఆదివారం దంత పరీక్షలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణి డెంటల్ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ డాక్టర్ రాజశేఖర్ బాబు దంత పరీక్షలు నిర్వహించారు. క్లబ్ సభ్యులు శ్రీ గౌరీ శంకర్ గారు మరియు వారి కుటుంబం వృద్ధులకు దుప్పట్లు పండ్లు మొదలగునవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్ కుమార్ చవేరా, ట్రెజరర్ మురళీకృష్ణ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పాతూరులో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

**పెదకాకాని మేజర్ న్యూస్ :**




మండల కేంద్రమైన పెదకాకానిలోని పాతూరు గ్రామంలో ఆదివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైఎస్ ఆర్సిపి పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు తమకు జరుగుతున్న మోసాన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన విధంగా బుద్ధి చెబుతారని పేర్కొన్నారు పేద బడుగు బలహీన వర్గాల వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్న చంద్రబాబు నాయుడుకు ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** భారతరత్న దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వైసిపి నాయకులు నందు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సహారా మౌలాలి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూర్ భాష వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**దుగ్గిరాల :** దుగ్గిరాల ఆలీ నగర్ వద్ద భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలీనగర్‌కు చెందిన ఎండీ యూసుఫ్,పఠాన్ జున్నుఖాన్ ఆధ్వర్యంలో జరిగిన అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకిదేవి, మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, జన సేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్,వల్లూరు నరసింహారావు,గద్దె వాసు,నక్క చిరంజీవి,కొంగర జోగేంద్ర ప్రసాద్, సాదిక్,సుభాని, పటాన్ లియా,పసుపులేటి రవియాదవ్,కాకా బాబు,శంకర్ నాయక్,వెంకట్రావు, కరిముల్లా,పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విస్తృత సేవలు అందించేందుకు పద్మశాలి భవన్ నిర్మాణానికి సహకారం అవసరం



**– పద్మశాలి ప్రముఖుల పిలుపు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేద చేనేత కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులను ఆదుకునేందుకు అసోసియేషన్ గత 15 సంవత్సరాల కాలంలో మూడు కోట్ల రూపాయల సహాయం అందజేయటం గొప్ప విషయం అని మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు అన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు మంగళగిరి నాంచారమ్మ ప్రాంగణంలోని భద్రావతి సమేత భావన ఋషి కళ్యాణ మండపంలో మంగళగిరి పివా బ్రాంచి అధ్యక్షులు తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్లు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లో పద్మశాలి భవన్ నిర్మాణం కావడం సంతోషం అన్నారు. ఈ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పద్మశాలి ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికి ఎంతో కొంత సహకారం అందించాలన్న లక్ష్యంతో పివా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగా ఏర్పడే పద్మశాలి భవన్ ఎక్కువ సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వెన్నకోట వెంకటేశ్వర్లు (కన్నా మాస్టారు ) బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, కేంద్ర కమిటీ కోశాధికారి నీలి కనకదుర్గ ప్రసాద్, సహాయ కార్యదర్శి మురుగుడు లక్ష్మీనారాయణ, బ్రాంచి ఉపాధ్యక్షులు గంజి రవీంద్రనాథ్, కోశాధికారి బట్టు నారాయణరావు, కేంద్ర కమిటీ సభ్యులు అందే వెంకన్న, గోలి మోహన్రావు, కారంపూడి అంకమ్మరావు, ముట్టే రామచంద్రరావు, అవ్వరు బుల్లబ్బాయి, గుర్రం చిన్న వీరయ్య, జొన్నాదుల బిక్షారావు, ఆలుగూరి రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఏసీ కళాశాల 1975 .. 78 బి ఎస్ సి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో 1975 78 విద్యా సంవత్సరంలో బి ఎస్సీ డిగ్రీ కోర్సు అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఏసీ కళాశాల జేడీ శీలం సెమినార్ హాల్ నందు సమావేశమయ్యారు. ఈ అపూర్వ కలయికకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సెటిలైవున్న పూర్వ విద్యార్థులందరూ ఒక్క చోటకి చేరుకొని ఒకరిని ఒకరు పలకరించుకొని ఆత్మీయ అభిమానాలతో ఆనందోత్సవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో వాళ్లకు చదువులు చెప్పిన గురువులైన ఆర్గానిక్ కెమిస్ట్రీ అధ్యాపకులు టి. శ్రీనివాసన్ ను, ఇనార్గానిక్ కెమిస్ట్రీ అధ్యాపకులు అబ్దుల్ ముజీర్ ను, ప్రాక్టికల్స్ డిమానిస్ట్రేటర్ అధ్యాపకురాలు జయవర్ధనినీ ఘనంగా సత్కరించుకున్నారు. ప్రతి ఒక్కరూ వారి వ్యక్తిగతంగా ఆనాటి కళాశాల పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వేదికపై ఆప్యాయతనురాగాలతో ఆనాటి ఆ స్నేహ మాధుర్యాలను పంచుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజేష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికకు లీడ్ ఆర్గనైజర్లుగా పీ. జీ .లివింగ్స్టన్ , టీ .నాగేశ్వరరావు, సుంకర శివకుమార్, విశ్రాంత సీనియర్ ఐ పీ ఎస్ బండి మరియ కుమార్ లు వ్యవహరించారు. పూర్వ విద్యార్థులలో కొందరు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు కాగా, మరికొందరు వ్యాపారవేత్తలుగా ఉన్నారు. డాక్టర్ చింతలపూడి రాకేష్ ఆంధ్ర మెడికల్ కళాశాల అనస్థీషియా ప్రొఫెసర్‌గా పనిచేశారు. నల్లపాడు కేంద్ర విద్యాలయం ప్రధానోపాధ్యాయులుగా గుర్రం లక్ష్మీనారాయణ పని చేసి పదవి విరమణ పొందారు. ఇలాంటి మంచి



పొజిషన్లో ఉన్న పూర్వ విద్యార్థులందరూ కూడా ఆత్మీయ ఆనందంతో కలుసుకొని ఒకరిని మరి ఒకరు ఆప్యాయతగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో ఏసీ కళాశాల యొక్క విశిష్టతను విద్యా ప్రగతిని ప్రఖ్యాతను ఆనాటి గురువులు వివరించారు. గురువర్యులకు పూర్వ విద్యార్థులు జ్ఞాపికలను బహుకరించి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమం ఆశాంతం ఉత్సాహభరితంగా జరిగింది.

# జిల్లా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కార్యాలయం ప్రారంభం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని బైపాస్ రోడ్డు ఎన్ఎస్ఆర్ ప్లాజాలో నూతనంగా గుంటూరు జిల్లా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కార్యాలయాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు కూడారి తిరుపాల్ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం తిరుపాల్ మాట్లాడారు. సమాజంలో వినియోగదారుడు పడే ఇబ్బందులు, సమస్యలను తీర్చి, వారి హక్కులపై ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వినియోగదారునికి జరిగిన నష్టంపై కేసు నమోదు చేయించి వినియోగదారునికి మేలు చేయడం జరిగిందన్నారు. వినియోగదారులు మంగళగిరిలో నూతనంగా ప్రారంభించిన జిల్లా కార్యాలయానికి వచ్చి తమకు జరిగిన నష్టం పై ఫిర్యాదు చేసిన ఎడల, ఫోరం ప్రతినిధులు వెంటనే స్పందించి కన్స్యూమర్ కోర్టుకు తీసుకెళ్లి సమస్య పరిష్కారంకు ద్రోహదపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షులు బొమ్మ జస్వంత్ రెడ్డి, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు టి రవికుమార్, ఫోరం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రియా రెడ్డి, యూత్ జిల్లా ఇన్చార్జ్ షేక్ రిజ్వాన్, యూత్ వింగ్ ప్రతినిధి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోరమ్ ఫర్ ఆర్టిఐ పల్నాడు జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా నరసరావుపేట శ్రీ వాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రం నందు ఆదివారం ఫోరమ్ ఫర్ ఆర్ టి.ఐ రౌండ్ టేబుల్ సమావేశం పల్నాడు జిల్లా అధ్యక్షులు పొత్తూరి నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు రాష్ట్ర ఫోరమ్ ఫర్ ఆర్ టి ఐ సలహాదారులు బత్తుల మురళి జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా సంబంధిన వివిధ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటిలలో పల్నాడు జిల్లా అధ్యక్షులు గా పొత్తూరి నాగేశ్వరరావు సెక్రటరీ గా కనమర్లపుడి కే. ఎల్ నరసింహారావు సహాయ కార్యదర్శి గా బొగ్గవరపు బ్రహ్మానందం సహాయ కో శాధికారిగా వెలుగురి రాధ కృష్ణమూర్తి అదేవిధంగా యువజన సంగం నారె చౌడేశ్వరావు మరియు పల్నాడు జిల్లా మీడియా కన్వీనర్ గా స్వర్ణ నాగరాజు మరియు నరసరావుపేట పట్టణ మీడియా కన్వీనర్‌గా బాలు సాకిని ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ ఆర్టిఐ ప్రతినిధులు పాల్గొన్నారు.






# అబ్దుల్ కాలం దేశానికి అందించిన సేవలు ఎనలేనివి

**తెనాలి, మేజర్ న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఐక్యవేదిక వ్యవస్థాపకులు అక్కిదాసు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నాగార్జున యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం భారతదేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. యుద్ధరంగంలో పటిష్టపరిచి దేశ రక్షణకు సంబంధించి, సాంకేతిక పరికరాలను రూపొందించి దేశానికి అందించారని ఆయన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. అబ్దుల్ కలాం సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ దుబాయ్ బాబు ,కుర్ర జస్వంత్ యాదవ్, బాలు, రవిచంద్ర ,సాల్మన్, నరేంద్ర, పెరికల అరుణ్,కె. శశి కుమార్ , సయ్యద్ ఖాకీ మస్తాన్, సయ్యద్ జాజు, షేక్ అమీర్ బాషా, పటాన్ షరీఫ్, షేక్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో బెల్ట్ జోరు

**– మత్తులో జోగుతున్న యువత**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** తాము అధికారంలోకి వస్తే బెల్టు తీసేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎం టిఎంసి పరిధిలోని తాడేపల్లి పట్టణంలో వెలవెలబోతుంది. దేశానికి ఉపయోగపడాల్సిన యువతరం మత్తులో జోగుతుంది. కొన్ని సందర్భాల్లో కనిపించిన తల్లిదండ్రులకు విషాదాన్ని మిగులుస్తున్నారు. తాడేపల్లి పట్టణంలో సుమారు 200 బెల్ట్ షాపులు ద్వారా ప్రతిరోజు రెండు లక్షల రూపాయలు మేరా అమ్మకాలు జరుగుతున్నాయి. బెల్ట్ ఎట్లా ఉందంటే ఇల్లు సైతం బెల్ట్ షాపులు గా మారి కుటీర పరిశ్రమల విరాజిల్లుతుంది. గత ప్రభుత్వం అయినా, ప్రభుత్వమైన అనుసరించే విధానాలు ఒకటే అని చెప్పటానికి మద్యం అమ్మకాలు ఉదాహరణగా చూడొచ్చు.

ఒక ప్రక్కన అధికార యంత్రాంగం ఎక్కడా బెల్ట్ షాపులు లేవని నిబంధనలకు అనుగుణంగా వైన్ షాపులు నడపబడుతున్నాయని తెలుపుతున్నారు. కానీ తాడేపల్లి పట్టణం, రూరల్ గ్రామాలు, రాజధాని లో భాగమైన ఉండవల్లి, పెనుమాక బెల్ట్ షాపులు పెద్ద ఎత్తున నడుస్తున్నాయి. దీంతో గ్రామాల్లోని యువత మత్తులో జోగుతున్నారని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం నిబంధనలకు అనుగుణంగా కూడా వైన్ షాపులు నడపడం లేదని విమర్శలు బలముగా వినిపిస్తున్నాయి. ఉండవల్లి సెంటర్ లోనే పక్కపక్కనే రెండు వైన్ షాపులు వద్ద త్రాగటం తినడం తో పాటు సిట్టింగ్ సదుపాయం కూడా దారి పక్కన ఏర్పాటు చేసుకుంటున్నా రు. ఇళ్లల్లో గృహిణులు, మహిళ లు మందు బాబు ల ఆ గడాలు భరించలేక తమ ఇళ్ళ ముందు కర్రలతో ఫెన్సింగ్ వేసుకుంటున్నారు . అక్కడ మందుబాబుల సందోహముగా ఆ ప్రాంతం మారింది. స్థానికులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసి పోలీస, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులతో పాటు రాజకీయ పార్టీల నాయకులకు కూడా వైన్ షాపులు ఎత్తేయమని అర్జీలు అందజేశారు. అయినా ఫలితం కనిపించలేదు. అధికార పార్టీ అండదండలతో ఏమి చేసినా తమకు ఎదురులేదని భావనతో షాపుల నిర్వాకులు వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. షాపుల నిర్వాహకులు ఎవరనేది కూడా అర్థం కాని పరిస్థితి నెలకొని ఉంది. తెల్లవారుజాము నుండి ప్రారంభమైన బెల్ట్ షాపులు రాత్రి వరకు కొనసాగుతున్నాయని అటువైపు కన్నెత్తి చూసే అధికారులే కరువవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఇళ్లల్లో నడిచే బెల్ట్ షాప్ లో అయితే 24 గంటలు పని చేస్తున్నాయి. స్థానికంగా ఎక్కడికక్కడ మద్యం అందుబాటులోకి రావడంతో మందుబాబులు అధికమయ్యారని ఇటు పెద్దలు అటు స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు బెల్ట్ షాపులపై చర్య తీసుకోవాలని వైన్ షాపుల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్య లు తీసుకోవాలని పట్టణానికి చెందిన పలువురు కోరుతున్నారు.

## ఒలింపియాడ్ విజేతలకు బహుమతుల ప్రధానం



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్ :** రైనా టెక్నాలజీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ ఒలింపియాడ్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ పోటీల విజేతలకు ఆదివారం బహుమతి ప్రధానం చేశారు. రోబోటిక్స్ మీద నూతన కోడింగ్ పరిష్కారం మీద నిర్వహించిన పోటీలలో విజేతలైన సుమారు 200 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ స్నేహాల్ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థి దశ నుంచే అందించాలన్నారు.రైనా టెక్నాలజీస్ చైర్మన్ డాక్టర్ నారు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. హిందూ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ టి.రాధిక మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థి దశ నుంచి విద్యార్థులను సాంకేతిక అంశాల పట్ల అవగాహన పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీఆర్ ఓఇక్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పడాల నిహారిక, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రియంవద న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో సంస్థ బిజినెస్ హెడ్ ఎం శ్రీకాంత్ టెక్నికల్ మోడరేటర్ గుల్షన్,నితిన్, రమ,నందిని,టెక్నికల్ డైరెక్టర్ అమర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని అడిగొప్పుల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానంలోశ్రావణ మాసం ప్రారంభ సందర్భంగా భక్తుతోలతో కిక్కిరిసిపోయింది. రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, బోనాలు, అగ్నిహోమాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో అమ్మవారిని పల్లకీలో గుడి చుట్టూ ఊరేగించారు. భక్తులు పల్లకీసేవలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఏసీ ఆదిశేషు నాయుడు, శాశ్వత ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. వేదపండితులు, సేవకులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కిడ్నాప్ మరియు డబుల్ మర్డర్ కేసులో నిందితుడి అరెస్టు

**– పట్టణ సీఐ ఎం.వి చరణ్**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** నరసరావుపేట పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగిన గోరమైన కిడ్నాప్ మరియు డబుల్ మర్డర్ కేసులో ప్రధాన నిందితుడైన గడ్డం అనిల్ రెడ్డి శ్రీనివాస రెడ్డి, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: రెడ్డి, నివాసం: సంత మాగులురును, పోలీసులు ఈరోజు ఉదయం 27.07.2025న ఉదయం 7.30గంటలకు అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలు ప్రకారం, నరసరావుపేటలోని శ్రీ నిధి హెూటల్ వద్ద జరిగిన కిడ్నాప్ మరియు అనంతరం సంతమగులూరు గ్రామంలోని విష్ణుపురం స్మార్ట్ సిటీ వెంచర్ వద్ద జరిగిన ద్వితీయ హత్యలు సంభవించిన ఘటనకు సంబంధించి ఈ నిందితుడు పాత్ర పోషించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పలనాడు జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత వేగంగా స్పందించి, సాంకేతిక ఆధారాలు మరియు సమాచారాన్ని విశ్లేషించి నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో విజయవంతమైంది. ఇప్పటికే కేసు సంబంధిత మరికొంతమంది నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. విచారణ వేగంగా జరిపి కేసును త్వరలో కోర్టులో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నిందితుడిని న్యాయస్థానానికి హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. జనాభా భద్రత కొరకు నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని నరసరావుపేట టౌన్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజల సహకారం మరింత అవసరం.

## కత్తి పద్మరావు జన్మదిన వేడుకలు




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మహాకవి, అభినవ అంబేడ్కర్ డాక్టర్ కత్తి పద్మారావు 72వ జన్మదిన వేడుకలు ఆదివారం గుంటూరు జిల్లా పొన్నూరులోని ఆయన గృహం లుంబిని పార్క్ వద్ద కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో న్యాయవాది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ )పల్నాడు జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయ్ కుమార్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ సాంస్కృతి విభాగం చైర్మన్, గద్దర్ కుమార్తె వెన్నెల. ప్రజాకవి, గాయకుడు, తెలంగాణ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ఆయా పార్టీల నాయకులు దళిత నాయకులు బిసి సంఘాల నాయకులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులకు గొంతుకై నిలిచారన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు.

## మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్.. రాష్ట్రఅధ్యక్షులు గోదా జాన్ పాల్ ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు చింతమళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన నాగార్జునసాగర్ విజయపురిసౌత్లో ""మాల మహానాడు"" నూతన కమిటీ ఎన్నిక ఆదివారం స్థానిక హరిత రిసార్ట్ (మోటెల్ కాంప్లెక్స్)లో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా గౌరవ అధ్యక్షులుగా చింతమళ్ళ యాకోబు, జనరల్ సెక్రెటరీగా పగిడిపల్లి విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కలుకూరి నాగేంద్రబాబు, ట్రెజరరీగా రుద్రపాటి ధనుంజయరావు, సెక్రటరీలుగా రాయుడు రాజేష్, ముత్తాబత్తుల శ్రీను, జాయింట్ సెక్రెటరీ గా జక్కి ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షునిగా మీసాల సాయిబాబా, కూరబండి ప్రమోద్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఏర్పడిన కమిటీకి స్థానిక మాల సంఘం పెద్దలు పలువురు అభినందనలు తెలిపారు.

## జీరో పావర్టీ కార్యక్రమం క్రింద పది కుటుంబాలను దత్తత తీసుకున్న డాక్టర్ వై వైషేక్





**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ల సమావేశంలో జీరో పావర్టీ క్రింద పది కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు డాక్టర్" వై షేక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు దారిద్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను సమాజంలో ఆర్థిక స్తోమత కలిగిన వ్యక్తులు పది కుటుంబాల వారిని దత్తత తీసుకోవడం వల్ల వారి వాళ్ళ ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందన్న పిలుపుమేరకు డాక్టర్లు అందరూ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్" వై. షేక్ గారిని అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఐఎంఏ సెక్రటరీ డాక్టర్" సాయి కృష్ణ, జాయింట్ సెక్రెటరీ డాక్టర్" రాధికా రాణి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో సుందరరావు యాదవ్ భేటీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ ని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ ఆదివారం తాడేపల్లి బైపాస్ రోడ్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర బీసీ సెల్ తరఫున ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దానబోయిన సుందరరావు యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర టిడిపి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల నాయకులను ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే గాజువాక నియోజకవర్గం లో భారీ మెజార్టీ తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసుకుంటూ ముందుకు వెళుతుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఐటీ & ఎలక్ట్రానిక్స్ విద్యా శాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ మొదటి విడతగా పేదలకు 3000 పట్టాలు ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ ముందుకు వెళ్తున్నారని అన్నారు. రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు కంభం సాయి చంద్, రాష్ట్ర బీసీ సెల్ కార్యవర్గ సభ్యులుకే గురునాథం, తాడిబోయిన గోపి, షేక్ నాగూర్, ఎల్. శ్రీనివాస్ గౌడ్, సిహెచ్ చిన్ననాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పీ.ఏ.సీ.ఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నాదెండ్ల పీ.ఏ.సీ.ఎస్‌లో గత ప్రభుత్వంలో రూ. 300కోట్ల మోసం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల్నే కాక, బ్యాంకుల్ని కూడా మోసగించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. కూటమిప్రభుత్వం సమగ్రవిచారణ జరిపి, ప్రజల సొమ్ము తిన్నవాళ్ల ఆటకట్టిస్తుందన్నారు. నాదెండ్లలో ఆదివారం జరిగిన పీ.ఏ.సీ.ఎస్ త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. నాదెండ్ల మండలపరిధిలోని సొసైటీపరిధిలో 10 గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల పరిధిలోని రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు పంపిణీ చేయాలని, రుణాలుకూడా సకాలంలో అందించాలని ప్రత్తిపాటి సూచించారు. రైతులవద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉందన్న ప్రత్తిపాటి, ఆర్థిక సమస్యలవల్లే కొంత తాత్సారం జరుగుతోందన్నారు. అధికారులు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. నిర్లక్ష్యంగా, నిస్తేజంగా వ్యవహరిస్తున్న యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి కొంతవరకు గాడిలో పెట్టారన్న ప్రత్తిపాటి, ఇప్పటికీ కొందరు అధికారుల్లో గతప్రభుత్వ వాసనలు పోలేదన్నారు. అభివృద్ధి.. సంక్షేమం విషయంలో కొందరు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగానే వ్యవహరిస్తున్నారన్నారు. రైతులు కష్టాల్లోఉన్నారన్న ప్రత్తిపాటి... నీటి వసతికోసం నియోజకవర్గవ్యాప్తంగా వాగుల్ని బాగుచేయడంతో పాటు, లిఫ్టుల ఆధునికీకరణ పనులు చేపట్టామన్నారు. గ్రామాల అభివృద్ధికోసం నాయకులంతా ఒకేతాటిపై నిలవాలని, ఆధిపత్య ధోరణిని విడనాడాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. విబేధాలు.. గ్రూపులున్న చోట కఠిన నిర్ణయాలే తీసుకుంటానని, ప్రతి ఎన్నికలో టీడీపీ విజయం సాధించాలంటే పార్టీలు, వర్గాలకు అతీతంగా అందరూ ఒకేమాటపై నిలవాలన్నారు. సమన్వయం, ఐక్యతతోనే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందన్నారు. 2014-19లో రూ. 4వేలకోట్లకు పైగా నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసినా నాయకుల మధ్య విబేధాలు, అనైక్యతవల్లే గత ఎన్నికల్లో ఓడిపోయామని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వాలు మారితే ప్రజలతో సహా అందరికీ నష్టమనే నిజాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో మరోజెండా ఎగరకుండా ఉండాలంటే పార్టీఅధిష్టానం ఆదేశాలు, ఆలోచనల ప్రకారమే అందరూ నడుచుకోవాలని, వ్యక్తిగత ఆలోచనలు, స్వార్థ రాజకీయాలు వదిలేయాలని



ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

సొసైటీలో రూ. 6వేలకోట్ల నిధులున్నాయని, వాటిని వ్యవసాయ, వ్యాపార అవసరాలకు సక్రమంగా వినియోగించాలని, రైతులకు రుణాల అందచేతలో పారదర్శకంగా వ్యవహరించాలని ప్రత్తిపాటి నూతన పాలకవర్గానికి సూచించారు. సొసైటీ అధ్యక్షునిగా సౌమ్యుడు, వివాదరహితుడు అయిన నల్లమోతు హరిబాబును, సభ్యులుగా చెంచు ఆంజనేయులు జనసేన, లక్ష్మా రెడ్డిని నియమించడం జరిగిందన్నారు. సొసైటీ తరుపున రైతాంగానికి మేలుచేయడానికి ఎప్పుడూ ముందుంటానని, ఆ విషయంలో బ్యాంకులు కూడా సహకరించాలని సొసైటీ నూతన అధ్యక్షులు నల్లమోతు హరిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, జయరామిరెడ్డి, కందుల రమణ, మద్దినేని సుబ్బారావు, కోడె హనుమంతరావు, కందిమల్ల రఘురామారావు , వీర రెడ్డి , దగ్గుమల్లి హరిగోపాల్, పెంట్యాల శేషయ్య, శరత్ , రామారావు నెల్లూరి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులున్నారు.

## మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల వేదిక అమలు

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను నేడు మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయి లో కూడా నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాల యాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## అబ్దుల్ కలాం స్ఫూర్తి ప్రదాత

### వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్:** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి ప్రదాత అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని బసవ తారక నగర్లో ఫోర్ వీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు గొప్ప శాస్త్రవేత్తలలో ఒకరైన . కలాం రాష్ట్రపతి మాత్రమే కాదని, ఆయన ఒక మిసైల్ మ్యాన్ అని పేర్కొన్నారు. రామేశ్వరంలోని ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన కలాం తన అంకిత భావం, పట్టుదలతో అసాధారణ విజయాలను సాధించారని తెలిపారు.. ఆయన తన జీవితాన్ని విద్యకు, విజ్ఞానానికి అంకితం చేశారన్నారు. భారతదేశపు అంతరిక్ష మరియు క్షిపణి కార్యక్రమాలలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. యువత కలలు కనడానికి, వాటిని సాకారం చేసుకోవడానికి ఆయన నిరంతరం ప్రోత్సహించేవారని తెలిపారు. "కలలు కనండి, ఆలోచనలుగా మార్చండి, చర్యలుగా మార్చండి" అనే ఆయన మాటలు ఎందరికో ఆదర్శమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అన్వర్, కోటా పిచ్చిరెడ్డి, వేల్పూరి కిరణ్, గఫార్, రమణ, రియాజ్, అబ్దుల్లా, ఖాదర్ వలీ, ఫజల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు జూదరుల అరెస్ట్

- **రూ.14,590 నగదు స్వాధీనం**
- **చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**
- **రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరిక**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లోని శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను మంగళగిరి రూరల్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.14,590ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ... పేకాటలో పట్టుబడిన నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. మంగళగిరి రూరల్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడి పందాలు, ఇతర జూదాలతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## మాతృభూమికి సేవ చేద్దాం రండి...పీ-4 ద్వారా పేదరికాన్ని జయిద్దాం

### అందరి సహకారంతోనే ముందడుగు

### చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పీ-4 తో మాతృభూమికి సేవ చేసే అవకాశం కలుగుతుందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. నగరంలోని ఫ్యాన్సీ కళ్యాణ మండపంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమం గేమ్ చేంజర్ అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పేదరిక నిర్మూలన చేపట్టాలనేదే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకొని తమ వంతుగా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. చాంబర్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉన్న 32 విభాగాల వారు ఒక్కొక్కరు 100 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. కేవలం ఆర్థికపరంగా సహకారమే కాకుండా బంగారు కుటుంబాలకు నైతికంగానూ మద్దతు ఇవ్వడం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు దోహదం అవుతుందని, ఈ దిశగా ప్రతి ఒక్కరూ



ఆలోచన చేయాలని ఆయన పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 25 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని, ఆయా కుటుంబాల ఆర్థిక ప్రగతికి తాము ముందడుగు వేశామని తెలిపారు. ఈ మహత్తరకార్యంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేసేందుకు పిలుపునిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆతుకూరి ఆంజనేయులు, ఏల్చూరి వెంకటేశ్వర్లు, కొనకళ్ళ సత్యం, కొత్తూరు వెంకట్, జుజ్జురి శేష ప్రభాకర్, రామకృష్ణ, చక్రి, శివ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ పేట చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### అధికారులను ఆదేశించిన కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సమ్మర్ పేట చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రధాన రోడ్ల వెంబడి, మేజర్ డ్రైన్లపైన ఆక్రమణలు ఉండడానికి వీలులేదని ఇంజినీరింగ్ అధికారులను, పట్టణ ప్రణాళికాధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. ఆదివారం వారం శిల్పారామం చెరువు, జెకేసి కాలేజీ రోడ్, పట్టాభిపురం రోడ్ తదితర ప్రాంతాలను పరిశీలించి, అభివృద్ధి పనులు, రోడ్ ఆక్రమణలు తొలగింపు, పారిశుధ్య పనులపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమ్మర్ పేట చెరువు శిల్పారామంకు అనుసంధానంగా ఉంటుందని, చెరువులో ప్రస్తుతం బండ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సమగ్ర అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిఈఈని ఆదేశించారు. అలాగే నగరంలో విచ్చలవిడిగా రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలు చేసి ట్రాఫిక్, మురుగుపారుదలకు ఆటంకంగా మారాయన్నారు. రోడ్ ఆక్రమణలను ఉపేక్షించబోమన్నారు. ఆక్రమణల తొలగింపుకు పట్టణ ప్రణాళికాధికారులు భాధ్యత తీసుకోవాలని, వార్డ్ సచివాలయాల వారీగా కార్యదర్శులు ఆక్రమణలు జరగకుండా ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలోని ప్రధాన వీధుల్లో ఆక్రమణలను గుర్తిస్తే తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపులో అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని, నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం వర్షాలకు ఆక్రమణల వలన డ్రైన్లు పొంది ఇళ్లలోకి మురుగు వస్తుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థలు కూడా ఆక్రమణల తొలగింపుకు సహకరించాలని కోరారు. అనంతరం పలు ప్రాంతాల్లో చికెన్, మటన్ షాప్స్ ని తనిఖీ చేసి ప్లాస్టిక్ సంచుల వినియోగం నిషేధంలో భాగంగా ప్రజలు స్టీల్ బాక్స్ తెచ్చుకుంటే వారికి రాయితీ ఇవ్వాలని, ప్రతి స్టాల్ ల్లో కనిపించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిఈఈ శ్రీనివాస్, ఎస్ఎస్ ఐజాక్, కార్పొరేటర్ స్మిత పద్మజ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆగస్టు 18న ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణ. సొసైటీ పాలకవర్గ ఎన్నికలు





### పాలకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి వెల్లడి

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** ఆగస్టు 18న ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలు జరగనున్నట్లు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ , ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు గారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ ఎన్నికల నిర్వహణకు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ దేవరకొండ శ్రీనివాసరావును ఎన్నికల అధికారిగా బాధ్యతలు అప్పగించారు.. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మరియు ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీకి గత కొన్ని సంవత్సరాలుగా పాలక వర్గ ఎన్నికలు నిర్వహించలేదని, ఈ ఎన్నికల నిర్వహణకు ఈనెల 18న నగర మేయర్ మరియు ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో చైర్మన్, కమిషనర్ గార్ల అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఆగస్టు 18 వ తారీఖున ఎన్నికలు నిర్వహించుటకు నిర్ణయించుట జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో 8 మంది సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని వారిలో 1 వైస్ ప్రెసిడెంట్, 1 సెక్రటరీ, 1 జాయింట్ సెక్రటరీ, 1 ట్రెజరర్ మరియు నలుగురు (2 పురుషులుం2 స్త్రీలు) ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎన్నికకు ఎలక్షన్ నిర్వహించుట జరుగుతుందన్నారు.

ఎన్నికల నిర్వహణకు ఈ నెల జూలై 29న ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేయుట జరుగుతుందని, జులై 30 నుండి ఆగస్టు 1 వరకు ఎన్టీఆర్ స్టేడియం నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఆగస్టు 2న ఉదయం 9 గంటలకు ఎన్నికలలో నిలబడిన అభ్యర్థుల జాబితా ఎన్టీఆర్ స్టేడియం లో ప్రదర్శించబడుతుందన్నారు. ఆగస్టు 4వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని, స్క్రూటినీ పూర్తయిన అనంతరం వ్యాలిడ్ అయిన నామినేషన్లను ఎన్టీఆర్ స్టేడియం నందు పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 5న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం, ఫైనల్ నామినేషన్ల పబ్లికేషన్ జరుగుతుందన్నారు. అనంతరం ఆగస్టు 18న ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణము నందు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి, 2 గంటల తర్వాత కౌంటింగ్ నిర్వహించి, ఫలితాలను వెల్లడించుట జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ నందు 2,126 మంది సభ్యులు ఉన్నారని, పాలకవర్గ ఎన్నికలలో పోటీ చేయదలచిన అభ్యర్థులు ఎన్టీఆర్ స్టేడియంలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరు ఈ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యవర్గ సభ్యుల ఎన్నికలను పారదర్శకంగా బ్యాలెట్ పేపర్ ఉపయోగించి సీక్రెట్ ఓటింగ్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.